భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనాలు

- పూజలు చేసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు

పాలమూరు, జూలై 23 : జిల్లా కేంద్రంలోని పోచమ్మతల్లి ఆలయ 34వ వార్షికోత్సవం, ఆషాఢమాసం సందర్భంగా బోనాల వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేక వంటకాలను సిద్ధం చేసి బోనాలతో పట్టణంలోని న్యూమోతినగర్, వినాయకనగర్, పాత పాలమూరు, ప్రేమ్‌నగర్, ఏనుగొండ, మర్లు, బీకే రెడ్డి కాలనీలో ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ ఊరేగింపులో పాల్గొన్నారు.

పండుగలు మన సంప్రదాయాలను పెంచుతాయి

భూత్పూర్, జూలై 23 : పండుగలు మన సాంప్రదాయాలను పెంచుతాయని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అమిస్తాపూర్‌లో పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. బోనాల ఊరేగింపులో హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా కళాకారులు పోతురాజులు డప్పు మేళాలాతో ఆటలుఆడుతూ ఊరేగింపుగా వచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణవేణి, రామకృష్ణ పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

దేవరకద్ర, జూలై 23 : మండల కేంద్రంతో పాటు మండలంలోని జీన్గురాల, కోయిల్‌సాగర్ గ్రామంలో మంగళవారం గ్రామదేవత పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనం కుండలను బాజా బజంత్రీల మధ్య పట్టణపురవీధుల్లో ఊరేగుతూ పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవైద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కుర్మగేరిలో బోనాలతో ర్యాలీగా బయలెల్లి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మండల కేంద్రంలో మంగళవారం పోచమ్మ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బైలెల్లిన బోనాలు

మరికల్, జూలై 23 : మండల కేంద్రంలో మంగళవారం బోనాల వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక గజ్జలమ్మ ఆలయం నుంచి ముదిరాజ్‌లు పెద్ద చెరువు కట్టమైసమ్మకు పూజలు చేసిన అనంతరం పోచమ్మతల్లికి బోనాలను సమర్పించారు. పెద్దబోనం చంద్రప్ప, జయమ్మ దంపతుల ఇంటినుంచి బయలుదేరి అమ్మవారికి సమర్పించారు. ర్యాలీలో పోతురాజుల విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. గొర్రెలబండితో నైవేద్యంతో మొక్కులు తీర్చుకున్నారు.

మరికల్‌లో బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు

పాలమూరులో రవీంద్రనగర్ పోచమ్మతల్లికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్.

మరికల్‌లో పోతురాజుల విన్యాసాలు

అమిస్తాపూర్‌లో అమ్మవారి రథంపై పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


దేవరకద్రలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

బోనాలతో మరికల్ ప్రజలు

దేవరకద్ర : పోచమ్మ ఆలయం వద్ద అంబలి వేస్తున్న భక్తులు

పాలమూరులో బోనాలతో వెళ్తున్న మహిళ

రైతులకు ఇబ్బందులు రానీయొద్దు

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

దామరగిద్ద, జూలై 23 : రుణమాఫీ ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐలో రుణమాఫీ ప్రక్రియను పర్యవేక్షించారు. రైతుల అప్పులు సకాలంలో రెన్యువల్ జరుగుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, ఎల్‌డీఎం విజయకుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రదీప్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల కవాతు

బలగాల కవాతులో సీఐ అప్పయ్య

మహబూబ్‌నగర్, జూలై 23 : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సాయుధ బలగాల కవాతును నిర్వహించినట్లు వన్‌టౌన్ సీఐ అప్పయ్య తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని వన్‌టౌన్ పీఎస్ పరిధిలోని ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో పాతపాలమూరు, హనుమాన్‌పుర, పోచమ్మ ఆలయం, జిల్లా జైలు వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. పరదేశీనాయుడు చౌరస్తా నుంచి ఎక్స్ రోడ్డు, లైబ్రరీ ఏరియా, రామ్‌మందిర్ చౌరస్తా, బండ్లగేరి, ఎస్బీఐ రోడ్డు నుంచి క్లాక్ టవర్ వరకు ర్యాలీ చేపట్టారు.

ఉత్తమ డ్రైవర్, కండక్టర్లకు అవార్డులు

23ఎన్ఆర్‌పిటి31ఎః అవార్డు పొందిన ఉద్యోగులతో ఆర్టీవో, డీఎం

నారాయణపేట రూరల్, జూలై 23 : పేట, కోస్గి ఆర్టీసీ డిపో పరిధిలోని జూన్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రగతిచక్రం అ వార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం పేట డి పోలో నిర్వహించారు. ఆ ర్టీవో మెగాగాంధీ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎఫ్ చంద్రనాయక్, శ్రీశైలమ్మ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

భోజనం చేస్తున్న జిల్లా అధికారి కృష్ణమాచారి

నారాయణపేట, జూలై 23 : హాస్టళ్లలో వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు, వంట గదులను శుభ్రంగా ఉంచాలని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని పతకాలు సాధించాలి

ప్రవంతిని అభినందిస్తున్న కరస్పాండెంట్

నారాయణపేట, జూలై 23 : కరాటే పోటీల్లో ప్రతిభ చాటి మరిన్ని బంగారు పతకాలు సాధించాలని సన్‌షైన్ స్కూల్ కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి అన్నారు. ఈనెల 21న హైదరాబాద్‌లోని కోట్లవిజయ భాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జాతీయస్థాయి మార్షల్‌ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు. విద్యార్థిని ప్రవంతి పాల్గొని బంగారు పతకాన్ని సాధించిం ది. మంగళవారం అభిలాష్‌రెడ్డి విద్యార్థితోపాటు అశోక్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాధన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారుమడుల్లో నీరు లేకుండా చూసుకోవాలి

నారాయణపేట, జూలై 23 : జిల్లాలో ప్రస్తుతం వరి నారుమడి దశలో ఉందని, నారుమడుల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం నారిమళ్లకు స్పోతోస్రెపా మారిషియా అనే పొగాకు లద్దె పురుగు చేరి నారుమడిని కత్తిరించడం జరుగుతుందని, నివారణకు 0.5గ్రా. ఎమామెక్టిన్ బెంజోయేట్ ద్రావణాన్ని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

బహిరంగ ప్రకటన
తేది:23-07-2024
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీ కె. వెంకటయ్య తండ్రి శ్రీ కె. చంద్రు, ఇం.నెం.3-54, దేవుని గుట్ట తాండ, జడ్చర్ల మం॥, మహబూబ్‌నగర్ జిల్లా గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ మం॥, క్రిష్టియన్‌పల్లి గ్రామ పంచాయతి గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.546, 547, 548, 549, 551/అ, 550/1/అ, 551/1/అ లో గల ప్లాటు నెంబర్ 127, విస్తీర్ణం 130.00 చ.గజములు గల ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెంబర్ 11446/2012 గలదు. ఇప్పుడు నా క్లయింటు వద్ద లభ్యముగా లేదు. ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా Missing Certificate ఇచ్చియున్నారు. కావున తెలియజేయునది ఏమనగా, ఇట్టి భూమిపై ఎవరికైన వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు, తదితరములు ఏమైనా అభ్యంతరాలు, హక్కులు, క్లెయిములు ఉన్నయెడల క్రింది చిరునామాలో (7) రోజులలో తమ అభ్యంతరాలను, హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మరియు ఎవరికైన అట్టి దస్తావేజు దొరికినచో క్రింది చిరునామాలో ఇవ్వగలరు. భవిష్యత్తులో వచ్చు ఏదేని న్యాయపరమైన చిక్కులు, వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగా ప్రకటన జారీ చేయనైనది.
పై కనబరచిన భూమి యొక్క హద్దులు :- తూర్పు : ప్లాటు నం.141, పడమర : 30.00 ఫీట్ల రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల భూమి, **దక్షిణము :** ప్లాటు నెం.128.
శంకర్ నారాయణ ఝవార్, MBA, LLB., న్యాయవాది, చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి జడ్చర్ల - 509 301, మహబూబ్‌నగర్ జిల్లా. ఫోన్ నెం. 98495 73451

అంచులు తీస్తూ రైతు మృతి

మూసాపేట, జూలై 23 : మండలంలోని వేములకు చెందిన మల్కాపురం మల్లప్ప (52) మంగళవారం వరి పంట వేసేందుకు అంచులు తీస్తూ అలాగే కిందపడి మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లప్పకు ఉన్న వ్యవసాయ భూములో వరి పంట వేసేందుకు కరిగెట సిద్ధం చేసే క్రమంలో అంచులు తీస్తున్నాడు. అంచులు తీస్తూ కరిగెట్లో అక్కడే కిందపడి ఆకస్మాత్తుగా మృతి చెందాడు. మృతునికి భార్య గతంలోనే మరణించింది. ఇద్దరూ కుమార్తెలు ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలే

మద్దూర్ (కొత్తపల్లి), జూలై 23 : కేసీఆర్ సర్కారులో రైతులు రాజుగా బతికారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంచర్ల గోపాల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని షా గార్డెన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Konkal Venkatamma W/o K. Sadanand, age 34 years, Occ: Business, R/o H.No.2-7-18/16/1, Agraharpet, Narayanpet town & Dist., **Applicant/ Borrower ,** K. Sadanand S/o Thinnanna, age 41 years, Occ: Business, R/o 2-7-18/16/1, Agraharpet, Narayanpet town & Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Unnumbered Residential plot admeasuring 150 Sq.Yrds., comprised in Sy.No.309, situated at Pallabuzurgu village shivara of Narayanpet mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Vendors plot, **West:** 15 ft. wide Road, **North:** Plot of Vendors, **South:** Land of Manohar Nayak.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Konki Kareppa S/o Narsimulu, age 38 years, Occ: Business, R/o H.No.2-72, Kolour village, Maganoor mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Konki Karenna S/o Narsimulu, age 38 years, Occ: Business, R/o H.No.2-72, Kolour Village, Maganoor mandal, Narayanpet Dist. **Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot No.35 admeasuring 172.56 Sq.Yrds., out of Sy.No. 41/a & 45/e, situated at Chandapur village shivara of Makthal mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** 30 Ft. wide road, **West:** Others open plot, **North:** Plot No.36, **South:** Plot No.34.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జడ్చర్ల, జూలై 23 : జడ్చర్ల మున్సిపాలిటీలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో మహేశ్, వెంకటేశ్, కేశవులు, విజయకుమార్, పాండు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలి

జడ్చర్ల, జూలై 23 : జడ్చర్ల మున్సిపాలిటీలోని 12వ వార్డులో కౌన్సిలర్ రఘురాంగౌడ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్ రాజయ్య పర్యటించారు. కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడుతామన్నారు.

డీఎస్సీకి 703మంది హాజరు

పాలమూరు, జూలై 23 : జిల్లా కేంద్రం ఫాతిమా విద్యాలయం, జేపీఎన్‌సీఈ కళాశాలలో మంగళవారం డీఎస్సీ పరీక్షకు ప్రశాంతంగా కొనసాగింది. మొదటిషిఫ్ట్‌లో 364 మందికి 348 మంది, రెండో షిఫ్ట్‌లో 365మందికి 355మంది హాజరుకాగా, 10మంది గైర్హాజయ్యారు.

భూత్పూర్‌లో చోరీ

భూత్పూర్, జూలై 23 : పట్టణ పరిధిలోని ఓ కాంప్లెక్స్‌లో మూడు దుకాణాల్లో చోరీ జరిగింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్, శ్రీఆదిత్య ఫెస్టిసైడ్స్, ఓ టీస్టాల్ షటర్లను విరగ్గొట్టి చోరీ పాల్పడ్డారు. పెద్దగా నగదు చోరీ జరగలేదు. ఇందుకు సంబంధించి ఎస్సై చంద్రశేఖర్ విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం

జడ్చర్ల, జూలై 23 : మండలంలోని గంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా, వారికి మంగళవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. అలాగే బదిలీపై వెళ్తున్న వారిని, పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేశ్‌కుమార్, అనంతప్ప ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

కార్యదర్శిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నవాబ్‌పేట, జూలై 23 : మండలంలోని తీగల్‌పల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి బదిలీపై వెళ్లిన నర్మదను గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించారు. చురుగ్గా పని చేసి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు జంగయ్య, బాలకిష్టయ్య, అనంతయ్య, నాయకులు చెన్నయ్య, నరేందర్, గోపాల్, బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

జడ్చర్ల, జూలై 23 : మండల కేంద్రంలోని వంద పడకల దవాఖానలో రోగులకు మెరుగైన వైద్యం అందిచాలని ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్ల డిప్యూటీ తాసీల్దార్ రాజీవ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధ్యక్షుడు జగన్, మండలాధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

డీసీఎం బోల్తా.. ఒకరికి గాయాలు

మూసాపేట, జూలై 23 : హైదరాబాద్ నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం బోల్తాపడిన ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్ జిల్లాకు చెందిన దేవానందం మంగళవారం డీసీఎంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో మూసాపేట మండలంలోని జానంపేట గ్రామ జాతీయ రహదారిపైకి రాగానే డీసీఎం అదుపుతప్పి బోల్తా పడినట్లు తెలిపారు. దీంతో అందులో ఉన్న దేవానందం చేతికి ఎముక విరగడంతో పాటు, బలమైన గాయాలయ్యాయని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జడ్చర్ల, జూలై 23 : జడ్చర్ల మున్సిపాలిటీలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ రాజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో మహేశ్, వెంకటేశ్, కేశవులు, విజయకుమార్, పాండు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలి

జడ్చర్ల, జూలై 23 : జడ్చర్ల మున్సిపాలిటీలోని 12వ వార్డులో కౌన్సిలర్ రఘురాంగౌడ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్ రాజయ్య పర్యటించారు. కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడుతామన్నారు.

డీఎస్సీకి 703మంది హాజరు

పాలమూరు, జూలై 23 : జిల్లా కేంద్రం ఫాతిమా విద్యాలయం, జేపీఎన్‌సీఈ కళాశాలలో మంగళవారం డీఎస్సీ పరీక్షకు ప్రశాంతంగా కొనసాగింది. మొదటిషిఫ్ట్‌లో 364 మందికి 348 మంది, రెండో షిఫ్ట్‌లో 365మందికి 355మంది హాజరుకాగా, 10మంది గైర్హాజయ్యారు.

సీఎంఆర్ బియ్యం పంపిణీ వేగవంతం చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 23 : సీఎంఆర్ రైస్ డెలివరీని నిర్ధేశించిన సమయంలో వేగవంతంగా పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల అధికారులతో అదనపు రెవెన్యూ కలెక్టర్ మోహన్‌రావుతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని రైస్ మిల్లర్లకు వానకాలం సీజన్ 2023-24లో 55శాతం, యాసంగి(రబీ) సీజన్‌లో 25శాతం సీఎంఆర్ రైస్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. కస్టమ్ మిల్లింగ్ బియ్యం(ఎఫ్‌సిఐ)లో మిగిలిన బియ్యాన్ని ఆగస్టు 15వ తేదీలోగా పంపిణీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, డీఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

ఔషధ మొక్కలను సంరక్షించాలి

- పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

పాలమూరు, జూలై 23 : మహబూబ్‌నగర్ పాలమూరు విశ్వవిద్యాలయంలోని అడాడమీ ఆడిటోరియంలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఔషధ మొక్కలపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలంలో జబ్బుకు గురైతే ఆకుపసరు పోసి నయం చేసేవాళ్లన్నారు. ఔషధ మొక్కలను సంరక్షించి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శైలజ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క మొక్క ఔషధ గుణాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. రణపాల ఆకును దగ్గు నయం కోసం వినియోగిస్తారని, వేప, కానుగ, జామ చెట్లల్లో కూడా ఔషధ గుణాలున్నాయని చెప్పారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ చంద్రకిరణ్, కన్వీనర్ పుష్పలత, అధ్యాపకులు బృందాదేవి, శివకుమార్, రాణమ్మ పాల్గొన్నారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

నారాయణపేట టౌన్, జూలై 23 : ఈనెల 24 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగ రంగాన్ని బలోపేతం చేయాలంటే అధిక నిధులు కేటాయించాల్సిన అవసరముందన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్ పాల్గొన్నారు.

కళాశాల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

దేవరకద్ర, జూలై 23 : నియోజకవర్గకేంద్రంలో ఎస్సీ, బీసీ కళాశాలల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని మంగళవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి పీడీఎస్‌యూ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదోతరగతి పూర్తిచేసుకొని వందలాది మంది నిరుపేద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు మహబుబ్‌నగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. అనంతరం

ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం, మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రవణ్, కృపాకర్ పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

ఊట్కూర్, జూలై 23 : విద్యాభివృద్ధితోపాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం లక్ష్మారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అంజనా గార్డెన్‌లో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు లక్ష్మారెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గట్టు వెంకట్‌రెడ్డి, డీవైఎస్‌వో వెంకటేశ్, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సత్యపాల్, రఘువీర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి

నారాయణపేట టౌన్, జూలై 23 : దివ్యాంగులకు కించపరిచిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు కాశప్ప డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్‌పీఆర్‌డీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దివ్యాంగులను కించపరిచే ఉద్దేశ్యంతో అవమానించడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, బస్వరాజ్, కతాల్, హన్మంత్‌రెడ్డి, సంజుకుమార్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్

పుస్తకాన్ని విడుదల చేస్తున్న పురుషోత్తంరెడ్డి

పాలమూరు, జూలై 23 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తంరెడ్డి హాజరై మాట్లాడారు. నదులు, అడవులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంప్రదాయ భారతీయ పద్ధతులను స్వీకరించాలన్నారు. జిమ్‌ను వదిలి కొవ్వును కరిగించుకోవాడానికి, ఫిట్‌గా మార్చడానికి ప్రకృతితో కనెక్ట్ కావాలన్నారు. పీయూ రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి మాట్